



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 11 జూలై 2025 పేజీలు 11

# ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు ?

- ఆదిభట్ల మున్సిపాలిటీలో అధికారుల నీడలోనే భారీగా అక్రమ నిర్మాణాలు
- నాడు అక్రమ నిర్మాణాలని కూల్చివేసిన అధికారుల కల్లెదుటే నేడు నిర్మాణాలు
- నాడు అక్రమాలు నేడు సక్రమాలు ఎలా అయ్యాయని అధికారులపై పలు విమర్శలు






ఆదిబట్ల, మేజర్ న్యూస్,( జులై 10) : ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వేలుస్తున్నాయి. మున్సి పాలిటీలో అనుమతులు లేని నిర్మాణాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మిగతా 3లో



## పెరుగు బసంతంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 10): గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా వికారాబాద్ మండలం అనంతగిరి పద్మనాభ స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న చిన్న జాతర (పెరుగు బసంతం) లో పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్. ఆయనతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఆదిబట్ల, మేజర్ న్యూస్,( జులై 10) : గురు పౌర్ణమి సందర్భంగా గురువారం భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగర కలాన్‌లో సాయిబాబా ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని సాయి బాబా ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక సంప్రదాయాల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తం చేస్తూ భక్తులతో కలిసి గురు పౌర్ణమి వేడుకలలో పాల్గొన్నారు.



# కరీంగూడలో అక్రమ షెడ్ కూల్చివేత



### రాజకీయ కక్షతోనే చర్య: నిర్మాణదారుల ఆరోపణ

కీసర,మేజర్ న్యూస్ (జూలై 10):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కరీంగుడ గ్రామం, రాంపల్లి రెవెన్యూ సర్వే నంబర్ 558లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ షెడ్‌ను మున్సిపల్ అధికారులు గురువారం కూల్చివేశారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో 100 అడుగుల రహదారి కోసం కేటాయించిన భూమిలో అక్రమంగా నిర్మాణం జరుగుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులు, గురువారం పత్రికల్లో ప్రచురితమైన వార్తల నేపథ్యంలో వెంటనే ఈ చర్య చేపట్టినట్టు సమాచారం.

ఈ కూల్చివేత చర్యలో టౌన్ ప్లానింగ్ అధికారుల గైర్హాజరీ నేపథ్యంలో, అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాజీ పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. మిషనరీ సాయంతో షెడ్‌ను తొలగించారు. మిగతా 3లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
11 జూలై 2025

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మాడ్గుల మండలాభివృద్ధి

- గత పాలకుల పట్టింపులేని తనంతో దశాబ్ధాల కాలంగా వెనుకబడ్డ మాడ్గుల మండలం
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవతో మండలంలో వివిధ అభివృద్ధి పనులకు కోట్ల రూపాయల నిధులు కేటాయింపు
- నేడు మాడ్గులలో అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు నర్సాయపల్లి ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరావాలి : మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 10): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రత్యేకతెలంగాణలో పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన వరకు పాలకుల పట్టింపులేని తనంతో మాడ్గుల మండలం అభివృద్ధిలో అత్యంత వెనుకబడ్డట్లు మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ సీనియర్‌నేత కొత్త పాండుగౌడ్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోనే వెనుకబడ్డ మాడ్గుల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాడ్గుల మండలాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 11న నిర్వహించనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరవుతున్న నేపధ్యంలో పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాల ప్రజల ప్రయోజనార్ధం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత పిహెచ్‌సిని 12కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో 30 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ఇప్పటికే ఉత్తర్వులు వెలువరించి శుక్రవారం ఉదయం 9-30 గంటలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ చేతులమీదుగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ నుండి ఆకుతోటపల్లి, దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి మీదుగా మాడ్గుల వరకు 45కోట్ల రూపాయలతో, మాడ్గుల నుండి బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి మీదుగా దేవరకొండ రోడ్డు వరకు 30 కోట్ల రూపాయలతో చేపట్టే డబుల్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం వాసవీ ఫంక్షన్‌హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 220 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లు రవి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలతో కలిసి మంత్రులు పంపిణి చేయనున్నందున ఈ కార్యక్రమానికి నర్సాయపల్లి గ్రామ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పాండుగౌడ్ కోరారు.

# తుమ్మల పల్లి, లచ్చంపేట గ్రామాలలో బి సి సేన పురుషుల గ్రామ కమిటీ ల ఎన్నిక





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:10): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో, లచ్చంపెట్ లో గురువారం నాడు మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. సదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బి సి సేన జాతీయ అధ్యక్షుడు బా ర్క కృష్ణ ఆదేశాల మేరకు కమిటీలు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జయ శ్రీకాంత్ మాట్లాడుతూ మన బి సి లు అందరూ ఐకమత్యంతో కలసి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అమే పిలుపు నిచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య మాట్లాడుతూ తుమ్మల పల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు గా బంగారు సత్యం, ఉపాధ్యక్షులుగా వడ్ల కృష్ణయ్య, చాకలి కుమార్, ప్రధాన కార్యదర్శి గా ఎం. శ్రీను, కార్యదర్శులుగా బంగారు శ్రీధర్, గొల్ల కృష్ణయ్య, కోశాధికారిగా మాఉరి గారి నర్సింలు, కార్యవర్గ సభ్యులు గా బంగారు రాములు, మంగలి వెంకటయ్య, శ్రీశైలం, చాకలి నర్సింలు లు తదితరులు పాల్గొన్నారు.

లచ్చంపెట లో నుతనకమిటి. గ్రామ అధ్యక్షుడు గా గౌరిపల్లీ గోపాల్. ఉపాధ్యక్షుడు గా వడ్డే గారి యాదయ్య, కావాలి కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి గా కమ్మరి పేట శ్రీ శేయిలం. కార్యదర్శులుగా వడ్డే గారి యాదయ్య, గొల్ల కృష్ణయ్య లు, కోశాధికారిగా కమ్మరి పేట కుమార్, సభ్యులు గా చుక్క రమేశ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది అని చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో చౌదరి గూడెం గ్రామ అధ్యక్షుడు పూర్ర రాజు, ఉపాధ్యక్షుడు అమృతం దామోదర్, పృ ట శ్రీకాంత్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అరేబియన్ స్పేస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మాజీ మేయర్





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 10):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియన్ స్పైస్ రెస్టారెంట్ ను మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పారిజాత రెడ్డి మాట్లాడుతూ...ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా విచ్చేసి విందు చేసేందుకు బోజన ప్రియుల కోసం ఎయిర్ పోర్ట్ మార్గంలో రుచికరమైన డిషెస్ ఏర్పాటు చేయడం విశేషమని అన్నారు. రెస్టారెంట్ యజమాన్యానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్ర జగన్ రెడ్డి, జింకల రాధిక శ్రవణ్, రెస్టారెంట్ యాజమాన్యం మొయిజుద్దీన్, సముయుద్దీన్, వయసుద్దీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్**



శామీర్ పేట, మేజర్ న్యూస్(జులై10):ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అని ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం జగన్ గూడ గ్రామానికి చెందిన పూజారి స్వామి కి రూ. 37 వేలు, మరియాల సురేష్ కు రూ. 60 వేలు వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఇర్రి రవీందర్ రెడ్డి, మహమ్మద్ జాఫర్, టి. వీరారెడ్డి, టి. దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి బాబాకు ప్రత్యేక పూజలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 10): గురుబ్రహ్మ గురుదేవో పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అంటూ బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి తో పాటు పలువురు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీర్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, లతో కలిసి పలు సాయిబాబా పలు మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొంతమంది రిటైర్డ్ గురువులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, సోమేశ్వర్, రమేష్ ముదిరాజ్, సుధాకర్, ప్రసాద్, నరసింహ తిరుపతిరెడ్డి మల్లికార్జున్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగోరోజు గ్రీన్ ఫార్మాసీటి భూనిర్వాసితులకు ప్లాట్ల పంపిణీ

★నేడు అన్ని గ్రామాలకు 363,423,484,544 గజాల ప్లాట్ల పంపిణీ
★లబ్దిదారులు ఉదయం 8 గంటలకు ఫార్మా లేఔట్‌కు చేరుకోవాలి
★ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 10): గ్రీన్ ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు నాలుగవ రోజు డ్రా పక్రియ ద్వారా ప్లాట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం మీర్‌ఖాన్ పేట్ ఫార్మాసిటీ లేఔట్‌లో ఉదయం 242 గజాల ప్లాట్లను సంబంధించి లాటరీ పద్దతిని డ్రా ద్వారా నిర్వహించారు. 562 మందికి గాను, 388 మంది రైతుల మాత్రమే పాల్గొన్నారు. 174 మంది రైతులు గర్హజరు అయ్యారు. మధ్యాహ్నం 302 గజాల ప్లాట్ల డ్రా కార్యక్రమంలో 379 మంది రైతులకు గాను 261 మంది హాజరు అయ్యారని, 118 మంది గర్హాజరు అయినట్లు ఆర్డీవో తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రాహింపట్నం ఆర్డీవో అనంత్‌రెడ్డి ★నేడు అన్ని గ్రామాలకు సంబంధించి 363,423,484,544 గజాల నుండి గజాల వరకు డ్రా పక్రియ ఉంటుందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు లబ్దిదారులు సకాలంలో డ్రా తీసే ఫార్మా లేఔట్‌కు ఆర్డీవో తెలిపారు.

# కడ్తాల్‌లో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

★ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.రెడ్డి, భక్తులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 10): కడ్తాల్ మండల కేంద్రంలోని షిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, స్థానిక నాయకులు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉపాసకులు జ్ఞాన ప్రసూనాంబ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి , నాయకులు, భక్తులు ఎర్రోళ్ల రాఘవేందర్, బిక్షపతి, నేతి మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు అనేవాడు వెలుగు చూపే దీపం

## అరుంధతి హైస్కూల్‌లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా - ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన సత్కారం






కీసర,మేజర్ న్యూస్ (జూలై 10):"ఆచార్య దేవో భవ" వాక్యానికి జీవ రూపంగా, అరుంధతి హైస్కూల్ విద్యార్థులు గురువారం గురుపౌర్ణమి పర్వదినాన్ని భక్తి, భవోద్వేగాలతో జరుపుకున్నారు. వ్యాసపూర్ణిమ, గురుపూజా కార్యక్రమాలు ఆలయప్రాంగణాన్ని తలపించేలా జరిగాయి.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న ఈ సందర్భంగా, గురుపౌర్ణమి యొక్క ఆధ్యాత్మిక నేపథ్యం, వేదాల విభజన, వ్యాస మహర్షి గొప్పతనాన్ని వివరించారు. "గురువు అనేవాడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు, విద్యార్థి జీవితాన్ని మలచే శిల్పి" అంటూ ఆమె స్పష్టంగా పేర్కొన్నారు.విద్యార్థులు సంప్రదాయబద్ధంగా ఉపాధ్యాయుల పాదాలకు పూజ చేసి, వారి ఆశీర్వాదాలను పొందారు. గురువు గీతాలు, నృత్యాలు, భక్తి పాటలతో ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమానికి హృద్యతను చేకూర్చేలా విద్యార్థుల సందేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కరస్పాండెంట్ దశరథ్ గౌడ్ ఉపాధ్యాయులను తాంబూలాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%% "తల్లి, తండ్రి తర్వాత విద్యార్థి జీవితంలో గురువు స్థానం అపూర్వమైనది. విద్యార్థులు ఎల్లప్పుడూ గురువులను గౌరవించాలి. వారి దీవెనలతోనే మన భవిష్యత్తు బంగారమవుతుంది" అని సందేశమిచ్చారు.విద్యార్థులు నిశ్శబ్ద శ్రద్ధతో కార్యక్రమాన్ని అనుసరించడాన్ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకకు మరింత గౌరవాన్ని చేకూర్చాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ప్రతిమ, కృష్ణవేణి, హిమబిందు, మషూద్‌ఆలం, వర్షిణి, భవాని, సాహిత్య, సరిత, స్వరాజ్యలత, నీలిమ, సుకన్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కరీంగూడలో అక్రమ షెడ్ కూల్చివేత



**మొదటిపేజీ తరువాయి...** నిర్మాణదారుల వాదన: "ఈ నిర్మాణం అనుమతుల కోసం మేము సుమారు 30 లక్షల రూపాయల పై చిలుకు మొత్తాన్ని హెచ్ఎండీఏకు చెల్లించాం. అధికార అనుమతుల విషయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే, మాట్లాడేందుకు అవకాశం కల్పించకుండానే నిర్మాణాన్ని కూల్చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో తీసుకున్న చర్య" అని వారు వాపోయారు.

అధికారులపై ద్వంద్వ ధోరణుల ఆరోపణ:

"మున్సిపాలిటీ పరిధిలో ఇతర ప్రాంతాల్లో ఎన్నో అక్రమ షెడ్‌లు, నిర్మాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయి. వాటిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వాటి వెనుక రాజకీయ నాయకుల అండదండలున్నాయి. త్వరలో వాటిపై పత్రాలతో సహా పూర్తి సమాచారం బయటపెడతాం" అని వారు పేర్కొన్నారు.

# జిల్లాలో 5.46 లక్షల రేషన్ కార్డు లబ్దిదారులు ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయలేదు

### ... జూలై, ఆగస్టు లోపు చేయకపోతే సెప్టెంబర్ రేషన్ నిలిపివేత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూలై 10):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రేషన్ కార్డు లబ్దిదారులు తప్పనిసరిగా తమ ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ వినియోగదారుల గుర్తింపు ప్రక్రియ) ను పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నదని గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 5,37,810 రేషన్ కార్డులపై 18,65,353 మంది లబ్దిదారులు ఉండగా, ఇప్పటివరకు 13,19,111 మంది (70.72%) మాత్రమే ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఇంకా 5,46,242 మంది (29.28%) లబ్దిదారులు ఈ-కేవైసీ చేయాల్సి ఉంది.

సెప్టెంబర్ నెల నుండి రేషన్ నిలుపుదలఈ-కేవైసీని జూలై మరియు ఆగస్టు మాసాల్లో పూర్తిచేయని లబ్దిదారులకు సెప్టెంబర్ నెల నుండి రేషన్ నిలిపివేయబడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల లబ్దిదారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

5 ఏళ్లు నిండిన వారికి మాత్రమే ఈ-కేవైసీ అవసరంఈ ప్రక్రియకు 5 సంవత్సరాలు నిండిన లబ్దిదారులు మాత్రమే అర్హులు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ-కేవైసీ నుండి మినహాయింపు ఉన్నది. లబ్దిదారులు తమ నివాస ప్రాంతంలోని రేషన్ షాపులకు వెళ్లి వేలిముద్ర ఆధారంగా ఈ-కేవైసీను తప్పనిసరిగా పూర్తి చేయాలి.

రేషన్ షాపు డీలర్లు సహకరించాలిరేషన్ షాపుల డీలర్లు తమ షాపులను సకాలంలో తెరిచి ఉంచి, లబ్దిదారులకు ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయడంలో సహకరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులు సూచించారు.



ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ %-%"ప్రతి కుటుంబం ఈ-కేవైసీ పూర్తి చేయడం అత్యంత అవసరం. ఆధార్ ఆధారిత వేలిముద్ర ధృవీకరణ ద్వారా లబ్దిదారుల వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో సరిగ్గా నమోదు కావాలి. సెప్టెంబర్ నుండి రేషన్ పొందాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి." అని ఆయన తెలిపారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు?

**మొదటిపేజీ తరువాయి...** హైదరాబాద్ నగరానికి ఆదిభట్ల మున్సి పాలిటీ కూత వేటు దూరంలో ఉండడంతో కొందరు వ్యక్తులు అనుమతులకు మించి భారీ స్థాయిలో అక్రమంగా నిర్మాణాలను నిర్మించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకోవడంతో, మున్సిపల్ ఆధాయానికి భారీ గండి పడుతుంది. గతంలో కొన్ని అక్రమ నిర్మాణాలను గుర్తించిన మున్సిపల్ అధికారులు కొన్ని చోట్ల నిర్మాణాలను కూల్చివేశారు.నాడు అక్రమ నిర్మాణాలు అని కూల్చివేసిన అధికారులు నేడు నిర్మాణాలు యధావిధిగా కొనసాగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని అధికారులపై స్థానికులు మండిపడుతున్నారు.ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై స్థానికంగా పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమాలపై ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే అక్రమాలు సక్రమాలుగా నిలుస్తున్నాయని అధికారులపై స్థానికుల్లో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

# చిన్న సమస్యలకు పెద్ద పరిష్కారాలు

### - ప్రాణాలను కాపాడే సమిష్టి కృషి అవసరం - రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి - అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూలై 10):రహదారి ప్రమాదాలను నివారించాలంటే చిన్న చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ రాధికా గుప్తా పేర్కొన్నారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో ప్రమాదకర రహదారులు, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు."చిన్న సమస్యలు పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చు" చిన్నచిన్న సమస్యలను పట్టించుకొని వెంటనే పరిష్కరిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించడమే కాక ప్రజల ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి బాధ్యతతో వ్యవహరించాలన్నారు.ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణపై దృష్టిఅవసరమైన చోట ఎలక్ట్రిక్ పోల్స్‌ను షిఫ్ట్ చేసి రోడ్డు విస్తీర్ణం పెంచాలని, రహదారి ఇరువైపుల ఆక్రమణలను తొలగించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు, అవసరమైన చోట స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.వర్షాకాల సన్నద్ధత %-% నీటి నిలిచే సమస్యకు పరిష్కారంవర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవకుండా తగిన డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చిన్నచిన్న మరమ్మత్తులను మున్సిపల్ కమిషనర్లు తమ నిధులతో వెంటనే పూర్తిచేయాలని, అవసరమైన చోట ప్యాచ్ వర్క్‌లకు బదులుగా కొత్త రోడ్లు నిర్మించాలని సూచించారు. భారీ నిర్మాణాలు, మరమ్మత్తులకు సంబంధిత శాఖల నుంచి మంజూరులు పొందాలని ఆదేశించారు.పరిహారాలపై సమీక్ష %-% బాధితులకు తక్షణ సహాయంరోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఇప్పటివరకు ఎన్ని కేసుల్లో పరిహారం అందించబడిందో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో అడిగి అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు.ట్రాఫిక్ శాఖతో సమన్వయం %-% ప్రమాద నివారణకు చర్యలుప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా రహదారులను క్రమబద్ధీకరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో..జిల్లా రోడ్లు మరియు భవనాల అధికారి శ్రీనివాస మూర్తి, జిల్లా రవాణా అధికారి రఘు నందన్ గౌడ్, ట్రాఫిక్ అదనపు డీసీపీ, సైబరాబాద్, కూకట్‌పల్లి, మేడ్చల్ ఏసీపీలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంటు పోయినది**

నేను అనగా రాజారాం శంకర్ S/o. విఠల్ లక్ష్మాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 136 కు సంబంధించిన డాక్యుమెంట్ నెం: 2588/2015 యొక్క లింకు డాక్యుమెంట్ 1494/2013 లక్ష్మాపూర్ నుండి బైక్ పై శామీర్‌పేట్‌కు వెళ్ళుతుండగా పోయినది దొరికినచో ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు:

**9951489865**

# వాస్తవాలు రాయడానికి వెనుకాడవద్దు

**జర్నలిస్టులకు పార్టీలు, ప్రజాసంఘాల భరోసా** ▶▶ **టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 'ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ' రౌండ్ టేబుల్ సమావేశం** ▶▶ **మీడియా స్వేచ్ఛను అడ్డుకునే హక్కు ఎవరికి లేదు – ఎమ్మెల్యే శంకర్**


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 10): స్వాతంత్ర్య సమరం నుండి నేట వరకు సమాజంలో నిస్వార్ధంగా పోరాడే జర్నలిస్టులకు అండగా నిలుస్తాం... వారి స్వేచ్ఛకు అడ్డువస్తే చూస్తూ ఊరుకునేది లేదు. మీ పని మీరు చేయండి, మీ వెంట మేమున్నాం అంటూ పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు మీడియాకు భరోసానిచ్చారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో గల సాయిరాజ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నర్సింహ్మారెడ్డి ఆద్వర్యంలో ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, బీజేపి రాష్ట్ర కార్యదర్శులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, సిపిఎం నాయకులు ఎన్ రాజు, వివిద ప్రజా, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, కులసంఘాల ప్రతి నిధులు హాజరయ్యారు.

### పాత్రికేయ వ్యవస్థ లేకుంటే ప్రశ్నించే వారే ఉండరు – ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాసావమ్యంలో పాత్రికేయ వ్యవస్థ అనేది లేకుంటే అవినీతి, అన్యాయాలను ప్రశ్నించే వారే కరువవుతారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎందరో అక్షర పోరాటం చేసి స్వరాజ్య సాదనలో పత్రికలు ఎంతో కృషిచేశాయన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలను నాలుగవ స్థంభంగా గుర్తించడమే కాకుండా పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం విలువలకు తిలోదకాలు ఇచ్చి జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో పత్రికలకు ఎన్నో హక్కులున్నాయని స్పష్టం చేశారు. ఒక్కో రాజకీయ పార్టీకి ఒక్కో సిద్దాతం ఉంటుందని వాటి ప్రకారం అవి ముందుకు పోతాయన్నారు. పత్రికలు మాత్రం మంచిని ప్రోత్సహిస్తూ, చెడును విమర్శిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తాయని అన్నారు. నాయకులను నిజాయితీగా మసులుకునేలా ప్రశ్నిస్తాయన్నారు. కొందరి నియంతృత్వ పోకడను ఆయా పార్టీలకు అంటగట్టడం సమంజసం కాదని అన్నారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ పత్రికలే అండగా నిలిచి ఉద్యమాన్ని ఉదృతం చేశాయన్నారు. పత్రికల కృషితో ఆవిష్కరించిన తెలంగాణలో పదవులు అనుభవిస్తూ పత్రికా ప్రతినిధులపై వీధి రౌడీల తరహాలో వ్యవహరించి పత్రికా ప్రతినిధులపై దాడి చేయడం సరికాదన్నారు. సమాజంలో జరుగుతున్న నిజాలను భయటకు చెపితే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. చట్టసభల్లోనూ ప్రజాస్వామ్య పోకడలకు విరుద్ధంగా వ్యవహరించడం వారికి అలవాటేనని అన్నారు. తప్పులు చేస్తే మీడియా చేతులు కట్టుకుని కూర్చోదని తెలిపారు. మీడియాలో సహితం కొంత మంది విచ్చలవిడితనంతో ముందుకు సాగడం పలు సందర్భాలలో వివాదాలకు కారణం అవుతుందన్నారు. దీనిని కూడా మీడియా ప్రతినిధులు నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు వాస్తవాలు రాయండి.. మీ స్వేచ్ఛకు ఎవరు అడ్డువచ్చినా వారిని అడ్డుకుని తీరుతామని హామీ ఇచ్చారు. నేను తప్పు చేసినా నిర్భయంగా వారాత కథనాలు రాయండని తెలిపారు.



### ప్రజాస్వామ్య బద్దంగా ఉండండి – మాజీ ఎమ్మెల్యే బక్కని

ప్రజాస్వామ్యంలోని అన్ని వ్యవస్థలను గౌరవించుకుని అందరూ ప్రజాస్వామ్యబద్దంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో మనుషుల్లో, నాయకుల్లో పాపబీతి ఉండేదని, ప్రస్తుతం అది ఎక్కడా కనిపించడం లేదన్నారు. టిడిపి హయాంలో పత్రికా స్వేచ్ఛకు ఎంతో ప్రాదాన్యత ఉండేదని అన్నారు. పత్రికల్లో వార్తలు వచ్చిన వెంటనే ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేవారిమన్నారు. ఇప్పుడు వార్తలు రాస్తే దాడులు చేసే సంస్కృతి పెరిగిందన్నారు. బతకడానికి ఎంత అవసరమో అంతే సంపాదించాలని అత్యాశ వలన ఇలాంటి నేరపూరిత ఆలోచనలు వస్తాయన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఉండి స్వేచ్ఛ కోసం వెతకాల్సి రావడం బాధాకరమన్నారు. జర్నలిస్టులు సహితం స్వేచ్ఛను సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. సమాజానికి మంచి చేసేందుకు వృత్తి ద్వారా ముందుకు వెలితే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పత్రికా వ్యవస్థలో పనిచేసే వారికి నిరంతరం అండగా ఉంటానని తెలిపారు.

### పత్రికా వ్యవస్థ చాలా గొప్పది – బీజేపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య



రాజకీయంగా వ్యక్తులు ఉన్నతికి రావాలన్నా, ఉద్యమం ఊపిరి పోసుకోవాలన్నా మన చుట్టూ ఉన్న ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్నా పత్రికా వ్యవస్థ ఒక్కటే మార్గమని బీజేపి నేత అందె బాబయ్య అన్నారు. చిన్నతనంలో పత్రికల కోసం పోటీ పడేవారమని అందులో వచ్చే ఎన్నో విషయాలను తెలుసుకోవాలనే ఆరాటం ఉంటేదని అన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా రూపంలో పత్రికా వ్యవస్థ చాలా విసృతమైందన్నారు. కాని ప్రధాన పత్రికలు, చానళ్లు మినహా మిగతావి నిజాయితీగా పనియచేయడం లేదన్నారు. పత్రికా వ్యవస్థలో తప్పుడు వార్తలు రాసినపుడు చట్టం, న్యాయం ద్వారా ముందుకు వెల్లాలని కాని దాడులకు దిగడం సరికాదన్నారు. వాస్తవాలు రాసే ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. బీజేపి మీడియాకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారి స్వేచ్ఛకు అడ్డుకాదని పేర్కోన్నారు.



### విమర్శలను స్వీకరించాలి – బీజేపి రాష్ట్ర కార్యదర్శి పివీఆర్

పత్రికల ద్వారా ప్రచారాన్ని పొందడంతో పాటు విమర్శలు వచ్చినపుడు స్వీకరించే దైర్యం ఉండాలని బీజేపి రాష్ట్ర కార్యదర్శి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సమాజంలో మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉందని అదే విషయాన్ని పాత్రికేయులు పత్రికల ద్వారా వెలుగులోనికి తీసుకువస్తారని అన్నారు. గత ప్రభుత్వం నిజాలను జీర్ణించకోలేక ఎంతో మంది విలేకరులపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. ఇలాంటి దాడులను రూపుమాపేందుకు పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఫోన్‌ట్యాపింగ్ విషయంలో గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పిదాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా ప్రతినిధులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అండగా నిలుస్తామన్నారు.

### మీడియా సంస్థపై బౌతిక దాడి తప్పు – బీఆర్‌ఎస్ నాయకుడు రాజావరప్రసాద్

ఇటీవల ఓ మీడియా సంస్థపై బౌతిక దాడి చేయడాన్ని తాను వ్యక్తిగతంగా ఖండిస్తున్నానని రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్ రావు అన్నారు. కాని ఎలాంటి ఆధారాలు లేకుండా ఓ వ్యక్తిపై ఇష్టం వచ్చినట్లు టివీల్లో చెప్పడం ఎంతో దారుణమన్నారు. తప్పు జరిగిందా లేదా అన్నది విచారణ తరువాత కోర్టుల్లో నిర్దారణ అవుతాయని, అవేవి పట్టనట్లు నిరాధారాలతో వ్యక్తి గత స్వేచ్ఛకు భంగం కలిగేలా మీడియా ప్రవర్తించవద్దని కోరారు.

### రాష్ట్ర ఆవిర్బావం తరువాత జర్నలిస్టులపై రౌడీషీట్ పెట్టారు – జర్నలిస్టు ఖాజాపాష



తెలంగాణ వచ్చాక అందిరి జీవితాలు బాగుపడతాయని,పాత్రికేయులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాని అటు ఉద్యమంలో ఇటు అక్షర పోరాటం చేసిన జర్నలిస్టులకు అక్రమ కేసులే మిగిలాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత తనను తొలి రౌడీషీటర్‌గా కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యవస్థలో ప్రశ్నించాలంటేనే కొత్తగా వచ్చిన జర్నలిస్టులు భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నాయకులు మాట్లాడే పత్రికా సమావేశాలను రాసినందుకు రు. 50 లక్షలు ఇవ్వాలంటూ నోటీసులు పంపారు. మీడియాతో పెట్టుకున్న వారు ఎవరూ ఇంతవరకు బాగుపడలేదు. అద్దాల మేడలో ఉండి రాళ్లు రువ్వుతే చివరికి ఏం జరుగుతుందో ఊహించాలని తెలిపారు. తాటాకు చప్పుల్లకు భయపడేది లేదని తెగేసి చెప్పారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో న్యాయవాదులు చెంది మహేందర్ రెడ్డి, వెంకటేశ్ గుప్తా , సామాజిక వేత్త గంగిరెడ్డి, కార్మిక సంక్షమ సంఘం రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్, టిడిపి సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కె చెన్నయ్య, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, అగ్గనూరి భస్వం, జాంగారి రవి, పురుషోత్తం రెడ్డి, బీజేపి యువనాయకడు ప్రశాంత్ ముదిరాజ్, శ్రీనివాస్, సుదాకర్, మోటె శ్రీను, పాండు రంగారెడ్డి, కాంగ్రెస్ ఆదివాసి జిల్లా కన్వినర్ శ్రీను నాయక్, ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ్మా, నాయకులు ప్రవీణ్, గిరిజన సంగం నేత ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పవన్, బీసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, మహిళా విబాగం నాయకురాలు జలజ, జయ శ్రీకాంత్, బాగ్యలక్ష్మి, యువసత్తా యూత్ అధ్యక్షులు లక్ష్మన్ కుమార్, టిఎన్జివోస్ నాయకులు శ్రీహరి, మానపాటి ప్రదీప్, సీనియర్ జర్నలిస్టులు మోహన్‌రెడ్డి, రంగనాథ్, సంజయ్‌కుమర్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, లక్కాకుల రమేశ్, నర్సింహ్మారెడ్డి, శ్రీశైలం, అలుగొండ శ్రీనయ్య, వెంకటయ్య,కొమ్ము వెంకన్న బాబు, నరేందర్, ఆనంద్, రమేశ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిడబ్ల్యూజెఎఫ్ అద్యక్షుడు రాఘవేందర్ గౌడ్


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంక్షేమశాఖ రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి ప్రశాంత్


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు రాజావరప్రసాద్


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న బీసి సేన నాయకురాలు





# ఓటర్ల వివరానలు పరిశీలించాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 10)ః య రెండవ రోజు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమమలో పాల్గొని పలుసూచనలు చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్. గురువారము మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్. మాట్లాడుతూ ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదుచేసుకునేలా అవగాహనా కలిపించాలన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చో పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల కు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా ను సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. చేర్పులు , పేరు మార్పుల కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మి నారాయణ, సంబంధిత అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలకు ఎవరు బలికావద్దు ...

## – వహణాలకు తప్పకుండా నెంబర్ ప్లేట్ ఉండాలి : హెడ్ కానిస్టేబుల్ రమేష్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 10)ః అన్‌లైన్ మోసాలకు ఎవరు బలికావద్దని ... వహణాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా ఉండాలని ... మోటారు వహణదారులు సీట్ బెల్ట్ తప్పకుండా వాడాలని ... ఫోన్ ద్వార లింక్‌లు వస్తే ఎవరు ఓవన్ చేయరాదని ... అనుమానం వస్తే పోలీసులను సంప్రదించాలని పెద్దేముల్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ అన్నారు. గురువారం తాండూరు– సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ ఆదేశాల మేరకు వహనదారులకు, ప్రజలకు అవహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబ్ రమేష్ మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా, హెల్ మేట్ వాడకుండా ఎవరు వహణాలను నడుపొరాదన్నారు. ముఖ్యంగా మైనర్ చిన్నారులకు వహణాలు ఇచ్చి ఇబ్బందులకు గురికావద్దని పదే పదే తెలియచేశారు. ఆన్‌లైన్ మోసాలకు ఎవరు ఇబ్బందులకు గురికావద్దన్నారు. వ్యవసాయ రైతులకు రైతు బంధు డబ్బులు పడితే ఎవరు ఓటీపీలను అడగితే రహస్యంగా ఉంచుకోవాలని, ఎవరైన అడగితే పూర్తి సమాచారం ఇవ్వరాదని , ఎద్దైన అనుమానం ఉంటే పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై ప్రభుత్వం చాల సీరియస్‌గ ఉందన్నారు. ప్రతి వహణంకు నెంబర్ ప్లేట్ ఉండేల చుడాలని, మధ్యం సేవించి వహణాలను నడపితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మధ్యం తాగి , వహణాలు నడపి ఎంతో మంది ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలియచేశారు. మీ బాగోగుల కోసమే ప్రభుత్వం ప్రతి నిత్యం వహణదారులకు ప్రతి గ్రామంలో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైన నిబందనలు పాటించకపోతే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ పోలీస్ సిబ్బంది జైపాల్‌రెడ్డి, రవి, జగన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛగా పఖ్వాడా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

★ హెచ్పీసీఎల్ డిజిఎం అనుజ్ శ్యాంబె హరిలాల్ బరోనియా





ఘట్‌కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 10)ః స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమే కాదని, అది సామూహిక బాధ్యత అని హసన్ చర్లపల్లి ఎల్పిజి పైప్ లైన్, చెర్లపల్లి రిసీవింగ్ స్టేషన్ ఇన్‌చార్జీ మరియు డిజిఎం అనుజ్ శ్యాంబెహరిలాల్ బరోనియా అన్నారు. హెచ్పీసిఎల్, చెర్లపల్లి రిసీవింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో జులై 1 నుండి 15 వరకు నిర్వహిస్తున్న పరిశుభ్రత డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పోచారంలోని చెరువు వద్ద 40 మంది సిబ్బంది, స్థానికులతో కలసి చెరువులోని వ్యర్థాలను తొలిగించారు. ఈ మేరకు అనుజ శ్యాంబెహరిలాల్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంట్లోనే తడిచెత్త పొడి చెత్త వేరు చేయాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. సమిష్టిగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమం ప్రభుత్వమే చేయాలని కాదని, అందులో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శలో గురు పౌర్ణమి వేడుకలు



కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 10): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో గురుపౌర్ణమి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వ్యాసదేవ్ చిత్రపటాన్ని ఉంచి గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ గురుపౌర్ణమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మహర్షి వ్యాసదేవ్ ఆషాఢ మాసంలో శుక్ల పక్ష పౌర్ణమి (పూర్ణిమ) రోజు జన్మించారని తెలిపారు. ఆయనకు కృష్ణ ద్వైపాయన అనే పేరు పెట్టారన్నారు. కానీ ఆయన వేదాలను రచించిన తర్వాత వేద వ్యాసుడిగా ప్రసిద్ధి చెందారని, మహర్షి తన జీవితాంతం ప్రజల సంక్షేమం కోసం అంకితం చేశారన్నారు. గురువులు జ్ఞానం, దిశా నిర్దేశంతో సరైన మార్గంలో నడిపిస్తారన్నారు. అదే విధంగా మనం కూడా మన గురువు నుంచి పొందిన జ్ఞానాన్ని మానవత్వం, జాతి నిర్మాణానికి అంకితం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు సంగీత, సునీత, శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్‌బేగం, మల్లికార్జున్, ప్రభాకర్, కేశవులు, అరుణ, సరోజ, నైనాజ్, అఫ్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధం కావాలి : ఆర్డీవో వాసు చంద్ర



పూడూర్ మేజర్ న్యూస్ (జులై 10)ః స్థానిక పోరుకు ప్రభుత్వం సమయత్తం అవుతుందని ఆర్డిఓ వాసు చంద్ర పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా అధికార యంత్రాంగం బూత్ స్థాయి అధికారులకు,సుప్రవైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. పెళ్లి అయి వెళ్లిపోయిన వారు, శాశ్వతంగా వలస పోయినవారు,చనిపోయిన వారిని గుర్తించి మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల ఎలా నమోదు చేసుకోవాలి, ఫామ్ 6, 6ఏ,7,8,ల పైన బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. బిఎల్వోల విధులు, బాధ్యతలు,రాజ్యాంగ హక్కుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భరత్ కుమార్,ఎలక్షన్ డిటి అనిల్ బాబు,డిప్యూటీ తాసిల్దార్ వెంకట చారి, ఏఎల్ఎంపిఎస్ శ్రీనివాస్, రాజేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వేదికపై తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శన



పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 10)ః తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఢిల్లీ స్థాయిలో ప్రదర్శన చేసి తెలంగాణ కు గుర్తింపు తెచ్చినట్లు ఉపాధ్యాయులు ఈశ్వర రావు తెలిపారు. గురువారంసెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ (సిసిఆర్టి)– న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ఎడ్యుకేషన్ ఇన్ లైన్ విత్ ఎన్ఈపి – 2020 దేశంలోని వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయుల శిక్షణలో భాగంగా ఆయా రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయ ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి రాష్ట్ర పండుగలు రాష్ట్ర చిహ్నాలు, పుణ్యక్షేత్రాలు, సాహిత్యం– కవులు, ప్రసిద్ధమైన వ్యక్తులు ఇలా తెలంగాణ రాష్ట్ర గొప్ప తనాన్ని చాటి చెప్పేలా ఉపాధ్యాయుల ప్రదర్శన చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులు రాజేష్ కుమార్(ములుగు), రమేష్( జగిత్యాల), విజయ్( జగిత్యాల), దిలీప్( మంచిర్యాల), ప్రవీణ్( నిర్మల్), రమేష్( యాదాద్రి), ఈశ్వరరావు( వికారాబాద్), స్వప్న( ములుగు), కవిత( మెదక్), సఫియా సుల్తానా( సంగారెడ్డి) ప్రదర్శనలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రలకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 10)ః మండల కేంద్రంలో రెండు అంగన్వాడి భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేద బిడ్డల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో అంగన్వాడీలను నిర్వీర్యం చేశారని కనీస వసతులు లేక పిల్లలు ఎంతో ఇబ్బంది గురయ్యారని విలువైన సరుకులు సైతం త్వరగా పాడైపోయాయని ఇట్టి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తెలియజేయగానే వెంటనే రెండు భవనాలకు 40లక్షల నిధులు మంజూరు చేశారని అన్నారు. మిగిలిన నాలుగు భవనాలను నిర్మాణానికి మరింత నిధులు సమకూరుస్తామని తెలిపారు. దౌల్తాబాద్ మండల కేంద్రన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ. ఓలిగిరి ఆశప్ప, మల్కయ్య గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 10)ః మణికొండ మున్సిపల్‌లోని గురు పూర్ణిమ సందర్భంగా భాగ్యలక్ష్మీ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ఉమా కాశీనాథుని ఆలయంలో ఏర్పాటుచేసిన పూజలలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, కాశీనాథ్ దేవరాజ్ నాయుడు, రామారావు, శివరాంరెడ్డి, ఆనంద్‌రావు, మాజీ కౌన్సిలర్ వందన నగేష్, శైలజ, లావణ్య, భాగ్యలక్ష్మీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లిలో సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





శంకరపల్లి మెజార్ న్యూస్ (జులై 10) గురు పౌర్ణమి సందర్భంగా శంకర్పల్లి మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకరపల్లి మండలంలోని చందిప్ప మరకత శివాలయం, కొత్తగూడలోని పాతాళ త్రికోణ మహా సుందరి దేవాలయం, శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని సాయిబాబా దేవాలయం, బుల్కాపూర్ లోని రాఘవేంద్ర స్వామి దేవాలయాలలో గురువారం రోజున ఉదయం నుండే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. పట్టణ కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు పల్లకి సేవతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజు పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## చౌదరి గూడెం మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:10): గురువారం నాడు ఉదయం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటేశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ వేడుకలలో ఎది ర మాజీ ఎం పి టి సి రాపోలు బాల్ రాజు మాట్లాడుతూ వెంకటేశ్ మునుముందు ఉన్నత శిఖరాలకు చేరుకోవాల నీ ఆయన అన్నారు . ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు రవి కుమార్, పద్మా రం చెన్నిగారి నర్సింలు, రామకృష్ణ, అశోక్, గొబ్రా నాయక్, చందు నాయక్. తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు బీఆర్ఎస్ ద్రోహం చేసింది

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 10): బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.... రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని, బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కృష్ణ జలాల్లో తెలంగాణకు 36 శాతం ఆంధ్రప్రదేశ్‌కు 64 శాతం తీసుకో వచ్చని అంటూ బీఆర్ఎస్ అధినేత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేసారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేదని అన్నారు.కమీషన్లకు కక్కుర్తిపడి కాళేశ్వరం పేరుతో కూళేశ్వరంగా నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి తమ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు.తప్పులన్నీ బీఆర్ఎస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు, తప్పుడు ప్రచారాలు ప్రజలు గ్రహించాలని పాండురంగారెడ్డి కోరారు.

## అమ్మవారికి పూజలు నిర్వహించిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 10):గురు పౌర్ణమి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గల పోచమ్మ తల్లి ఆలయంలో గురువారం సామాజిక సంఘ కర్త ఘనాటే రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం పొందారు. ఆలయ పూజారి మహేష్ ఆయనకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సందర్భంగా రాజు మాట్లాడుతూ. గురు పౌర్ణమి సందర్భంగా శ్రీరామ కాలనీలో గల పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు శ్రీరామ కాలనీ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని తెలిపారు.

## గురువులను జీవితంలో ఎప్పటికి మర్చిపోవద్దు

**– బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) ః అక్షరాలు నేర్పిన గురువులను జీవితంలో ఎప్పటికి మర్చిపోవద్దని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం విద్యానేర్పిన గురువులు జైపాల్‌రెడ్డి, శేఖర్, తుల్జరాం, ఇంద్రాసేనారెడ్డిలను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సనాతన ధర్మం పునరుద్దరకులైన వేదవ్యాసులు, అదిశంకరచార్యలాంటి గురువుల స్పూర్తితో గురువులందరిని భక్తితో పూజించే పవిత్రపర్వదినం గురుపౌర్ణమి అని తెలిపారు. జీవితానికి వెలుగుచూపే దీపస్తంభం గురువులని, ప్రతి వ్యక్తి మంచిమార్గంలో వెళ్లడానికి గురువులు చాలా అవసరమన్నారు.ప్రతి ఒక్కరు గురువులను పూజించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకాంత్, పత్తి సత్యనారాయణ, రాఘువేందర్‌రెడ్డి, ఆశోక్, ఆంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి, గణేష్, చంద్రకాంత్, కృష్ణామోహన్, చాకలి శ్రీనివాస్, దామోదర్, కిషన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 10): గురు పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని పులి మామిడి నిఖిల్ చేతన్ కేంద్రంలో గురువారం గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ గురూజి అనిల్ కుమార్ జోషి ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగాయి. శ్రీ నిక్లేశ్వరానంద స్వామి విగ్రహానికి అభిషేకం పాదుకులకు పాదుక పూజ నిర్వహించారు.. అనంతరం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు ఆశీర్వాదాలు పాటు అన్నప్రసాదం అందించారు.

# గుంజలపహడులో వన మహోత్సవం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:10): మండల పరిధిలోని గంజల్ పహాడ్ లో గురువారం నాడు మండల ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వనమహాస్తవం కార్యక్రమం విజయవంతం జరిగింది. హర్టీ కల్చర్ పెంపకం గురించి అవగాహన చేశారు. అనంతరం జాకారం గ్రామములో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో మీరందరూ త్వరితగతిన ఇళ్లు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 10) : చెరువులు, కుంటలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్దుల్లాపూర్మెట్ మండల తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ తాళ్లకుంట ఎఫ్ టి ఎల్ లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కోహెడ తాళ్లకుంట ఎఫ్ టి ఎల్ పరిధిలో కొందరు వ్యక్తులు ఆక్రమణలు చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ప్రహరీ గోడ లను కూల్చివేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ స్థలాలో, ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఆక్రమణలు జరిగిన తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో వృక్షారోపణ కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 10)ః గురుపూర్ణిమ పర్వదినం పురస్కరించుకొని మణి కొండ మున్సిపల్‌లోని పుప్పాల గూడలో ఈఐ పిఎల్ కార్నర్‌స్టోన్ వృక్షా రోపణ కార్యక్రమం నిర్వ హించి పర్యావరణ పరిర క్షణకై మొక్కలు నాటారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ సినియర్ నాయకుడు ఎర్రోళ్ల వేణుకుమార్, సెంట్రల్ అప్రెంటిస్‌షిప్ కౌన్సిల్ వైస్ చైర్మన్ మెట్టు సూర్యప్రకాశ్, ప్రముఖ నటుడు శ్రీని సాగర్, ఈఐపిఎల్ కార్నర్‌స్టోన్ జనరల్ మేనేజర్ సిహెచ్. సంతోష్, ఈఐపిఎల్ కార్నర్‌స్టోన్ సూక్యూరిటి అధికారి రామసుబ్బారెడ్డి, సాఫ్ట్‌వేర్ శివరామక్రిష్ణారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు పూర్ణిమ యొక్క ఆదరణ, కృతజ్ఞత భావాన్ని పాటించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు హరితహారమైన, ఆరోగ్యకరమైన పరిసరాల నిర్మాణానికి ఒక ప్రారంభం కావడాన్ని సూచిస్తుందని అన్నారు.

## మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యా యాదవ్**



గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 10) మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ కాలనీ లో వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర ,అమరేధర్ రెడ్డి ,సతీష్ ,రాజశేఖర్ ,సాయిబాబా ,శివా రెడ్డి ,సుమన్ , హనుమంత్ ,రాజు యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు లో ఘనంగా జరుపుకున్న గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు

★ పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు ★ పాల్గొన్న పలువురు నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 10): తాండూరు పట్టణ సమీపంలోని కొకట్ రోడ్ మార్గంలో ఉన్న సాయిబాబా మందిరంలో గురువారం నాడు గురుపౌర్ణమి మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. అలాగే టౌన్ లోని మాల్రెడ్డి పల్లీ రోడ్ మార్గంలో ఉన్న సాయిబాబా టెంపుల్ లో కూడా గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొకట్ రోడ్ లో గల టెంపుల్ లో సాయి పుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అన్నదానకార్యక్రమం నిర్వహించారు. శంకర్ యాదవ్ నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్బిఓఎల్ ప్యాక్టరీ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి సాయినాథునికి ప్రత్యేక పూజలు చేశారు. శంకర్ యాదవ్ కుటుంబ సభ్యులు కూడా సాయి నాథుని సేవలో పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమంలో పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ తోపాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదు : గొల్ల సత్యనారాయణ




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10): నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని గొల్ల సత్య నారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని పిరంపల్లి హనుమన్ దేవాలయం నిర్మాణం కోసం నాలుగు గుంటల భూమిని మాత్రమే ఇచ్చామని జి. సత్యనారాయణ పేర్కొన్నారు. హనుమాన్ దేవాలయానికి సంబంధించి కొంతమంది వ్యక్తులు గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టించేలా గందరగోళాన్ని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని, వదంతులు నిజం కాదని గొల్ల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 2, న పిరంపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం పై వచ్చిన అసత్య ప్రచారానికి చింతిస్తున్నట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని మొదట మా కుటుంబ సభ్యులైన మా అన్నగారు గొల్ల కృష్ణయ్య నిర్మించారని. అప్పటి నుండి ఈ ఆలయం అయన కుటుంబం ఆధ్వర్యంలో పూర్తిగా నిర్వహణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆలయం యొక్క పర్యవేక్షణ, రక్షణ ఇప్పటివరకు మా, కుటుంబం బాధ్యతగా చేపట్టిందని పేర్కొన్నారు. నేను మరియు మా, కుటుంబ సభ్యులు ఎప్పుడూ గ్రామ ప్రజలు ఆలయంలోకి రావడాన్ని నిరోధించలేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని, ఆశీర్వాదం పొందాలని వారు ఎల్లప్పుడూ కోరుకున్నామని తెలిపారు. ఆలయంలోపలికి రానివ్వడం లేదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. కొందరి వ్యక్తుల స్వలాభం కోసం గ్రామంలో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మాత్రమేనని తెలియజేశారు. పత్రికలలో ప్రచురితమైన సమాచారం కూడా తప్పుడు విధంగా ప్రచారం చేయబడిందని సత్యనారాయణ ఖండించారు. కొన్ని సంవత్సరాల క్రితం తమ పాత ఇల్లు పూర్తిగా కూలిపోయిన తర్వాత అదే స్థలంలో కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి అధికారికంగా అభ్యర్థన కోరామని. ఇది దేవాలయ స్థలానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు ఈ తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని తెలిపారు. దేవాలయ ప్రతిష్టను, గ్రామస్తుల మనోభావాలను కాపాడాలన్నదే మా కుటుంబ సభ్యుల లక్ష్యం అని సత్యనారాయణ స్పష్టం చేశారు.

# ముచ్చటగా మూడోసారి జాతీయ రక్షణ నిధికి రెండు లక్షలు విరాళం

★ ప్రకటించిన ఆర్బిఓఎల్ ప్యాక్టరీ యాజమాన్యం

★ సేవ కార్యక్రమాలకు ముందుకు సాగుతున్న యాజమాన్యం

★ ప్రశంశాలు అందుకుంటున్న సీఈఓ శ్రీనివాస్ రెడ్డి




తాండూరు మేజర్ న్యూస్ (జూలై 10): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలల మండల పరిధిలోని జక్కెపల్లి గ్రామం దగ్గర ఉన్న రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ (ఆర్బిఓఎల్ )ప్యాక్టరీ యాజమాన్యం మరో అడుగు ముందుకు వేసింది. తమ ప్యాక్టరీ తరపున చేస్తున్న సేవ కార్యక్రమాలల్లో భాగంగా ముచ్చటగా మూడోసరి జాతీయ రక్షణ నిధికి గురువారం నాడు రెండు లక్షల రూపాయల విరాళం ప్రకటించింది. కొన్ని నెలల క్రితం జరిగిన ఆపరేషన్ సిందూర్ కు మొదటి సరిగా రెండు లక్షలు,ఆ తర్వాత మూడు లక్షలు,ఇప్పుడు రెండు లక్షల రూపాయలు జాతీయ రక్షణ నిధికి ప్రకటించింది. సేవ కార్యక్రమాలకు మరుపేరుగా ముందుకు సాగుతున్న ప్యాక్టరీ సీఈఓ బయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ,జాతీయ రక్షణ నిధికి నిధులు ఇవ్వాలి అని విరాళాలు అందిస్తున్నారు. జాతీయ రక్షణ నిధికి నిధులు ఇవ్వడం తోపాటు ఈ ప్రాంతంలో కూడా వివిధ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్యాక్టరీ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి పలువురి నుండి ప్రశంశాలు పొందుతున్నారు.

# ముస్లిం స్మశాన వాటిక (ఖబరస్తాన్) స్థలంలో ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణం అనుమతి ఇవ్వకండి

★ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్ ★ తహసిల్దార్ షాహేదా బేగం కు విజ్ఞప్తి చేసిన మైనార్టీ నాయకులు




బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూలై 10): బషీరాబాద్ మండలం పరిధిలోని మైల్వార్ గ్రామం లో సర్వే నెంబర్ 235 లో నాలుగు ఎకరాల 35 గుంటల స్మశాన వాటిక ఖబరస్తాన్ స్థలంలో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా ఈ ఇండ్లని నిర్మిస్తున్నారు. అటి స్థలంలో అనుమతులు నిలిపివేయలని ఎమ్మార్వో షాహేదా బేగంను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ్ కుమార్ ను కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం స్మశాన వాటిక ఖబరస్తాన్ స్థలంలో అనుమతులు నిలిపివేయలని వారు కోరారు. గతం మూడు సంవత్సరాల క్రితం ఆటి స్థలంను ముస్లిం మైనారిటీల స్మశాన వాటిక గా ఉన్నదని ఉంటుందని తాసిల్దార్ పెద్దల సమక్షంలో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, ఖాజా మహమ్మద్,ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్

యాలాల మేజర్ న్యూస్:(జూలై 10) అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎంపీవో యాదయ్య,హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు,గురువారం హాజీపూర్ గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ఇళ్లకు ముగ్గుపోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. మొదటి దశలో ఇళ్లు రాని వారికి రెండో విడతలో అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు,



# జర్నలిస్టు ప్రసాద్ మృతి బాధాకరం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 10): సిరిసిల్ల టీవీ-9 జర్నలిస్టు ప్రసాద్ మృతి బాధాకరమని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. మృతి చెందిన జర్నలిస్టు ప్రసాద్‌కు సొంత ఇల్లు లేకపోవడం చూస్తుంటే రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అన్నీ విధాలుగా ఆదుకోవాలన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు వెచ్చించిన నిధులు మట్టిపాలు

## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు




కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 10): గ్రామీణ ప్రాంత క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. ఉపాధిహామీ నిధులు రూ.కోట్లు వెచ్చించినా.. ప్రయోజనం లేకుండా పోయింది. కొడంగల్ మండలంలో మొత్తం 25 పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఒక్కో ప్రాంగణానికి రూ.2 నుంచి రూ.5 లక్షలు ఖర్చు చేశారు. అయితే గ్రామ శివారులో అసౌకర్యాలతో దర్శనమిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలు లేవని గుర్తించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. అందుకు ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూర్ చేసింది. దీంతో గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కోట్ల రూపాయలు వృథా

క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారడంతో రూ.కోట్ల నిధులు వృథా అయ్యాయి. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామాల శివారులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఉపయోగం లేని ప్రాంతంలో మట్టి పోసి వాలీబాల్ ఆడేందుకు అవసరమైన స్తంభాలను మాత్రం ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ లక్ష్యం మాత్రం రన్నింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, యువత కసరత్తులు చేసేందుకు అవసరమైన పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. తూతూ మంత్రంగా మట్టి పోసి బోర్డులు ఏర్పాటు చేసి నిధులు డ్రా చేసినట్లు ఆరోపణలున్నాయి.

## ఏనుగు సుదర్శణ్ రెడ్డి లాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరం




మహ్మద్ ఇబ్రహీం అక్బర్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 10): ఉమ్మడి ఘట్కేసర్ మండలంలో బిజేపి నాయకుడు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శణ్ రెడ్డి తప్ప ప్రజల కోసం పనులు చేసే నాయకులు కరువైనారని జాతీయ హుమెన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇబ్రహీం అక్బర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని తన వ్యక్తిగత కార్యలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నారపల్లికి చెందిన షేక్ బాసిత్ అనే యువకుడు యంనంపేట్, రాంపల్లి మధ్యలో రోడ్డు పనులతో ద్వీచక్ర వాహణం అదుపుతప్పి పడిపోగా వెనుక నుండి వస్తున్న లారీ కింద పడి మృతి చెందడమే కాకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నత్త నడకన సాగుతున్న రోడ్డు పనులతో నిత్యం ప్రమాధాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్న రాజకీయ నాయకులకు అధికారులకు కనీస స్పంధన లేకుండా పోయిందని ఆరోపించారు. ఘటెకేసర్ మాజీ ఎంపిపి, బిజేపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు ఏనుగు సుదర్శణ్ రెడ్డి మాత్రమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా అండగా నిలిచారని తెలిపారు. ఇలాంటి నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరమని, నాయకులు ప్రజా సమస్యలపై స్పందించ తత్వాన్ని మర్చిపోయారని అన్నారు. షేక్ బాసిత్ కుటుంబం, ఇబ్బదులు ఎదుర్కోంటున్న ప్రజల తరుపున సుదర్శణ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

# విజేత సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య








శంకరపల్లి మేజర్ న్యూస్ (జులై 10) రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న శంకర్పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా హైదరాబాద్ నగరంలో ఉండే సంస్థలు తమ బ్రాంచ్ ను శంకర్పల్లిలో ప్రారంభించడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సూపర్ మార్కెట్ లు మండల కేంద్రాలలో ఏర్పాటు చేయడం వలన ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రజలకు మంచి నాణ్యమైన వస్తువులను అందించాలని విజేత సూపర్ మార్కెట్ వ్యవస్థాపకులు జగన్మోహన్ రావుకు సూచించారు. శంకర్పల్లిలో తమ బ్రాంచ్ ను ప్రారంభించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేత సూపర్ మార్కెట్ ఈడి సందీప్ చౌదరి, గోపీకృష్ణ, రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఐఎం నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 10):జల్ పల్లి మున్సిపాలిటీ మరాఠా భవన్ సమీపంలో సెంట్ మరియం స్కూల్ ప్రారంభోత్సవంలో ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రి, మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జి అహ్మద్ సాది, జల్ పల్లి మాజీ కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కర్రస్పాండెంట్ షేక్ మొహిద్దీన్ అవేజ్, ప్రిన్సిపల్ రయిస్ ఎంఐఎం నాయకులకు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎంఐఎం సీ ముర్తుజా భాయ్, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అలీ, సయ్యద్ యాహియా, షేక్ అలీమ్, మహమ్మద్ బాయ్, హాసన్ షా, అజీజ్ భాయ్, అవేస్ సాది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 10)ః విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉపాధ్యాయులకు ఆదేశించారు. గురువారము వికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామము లోని అంగన్వాడి సెంటర్‌ను, జిల్లా పరిషత్ హై హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు. ప్రతి రోజు సెంటర్ కు వస్తున్నారా, పిల్లలకు గుడ్లు, పాలు ఇస్తున్నారా, బాలమృతం ఫ్లష్ ఇస్తున్నారా, వికలాంగులు, తీవ్ర మైన, అతితీవ్రమైన పోషక లోపం ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్ ను పరిశీలించారు. పిల్లలకు యునిఫామ్స్ వేసి, చార్ట్ పై రాసి పిల్లల్లతో చదివించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లో చదువుతున్న పదవ తరగతి, ఎనిమిదవ తరగతి క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థిని ,విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంగ్లీష్ , హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి పోయెమ్స్ చదివించారు. ఈ సందర్బంగా 8 వ తరగతి విద్యార్థులకు (ఐఎఫ్‌పి) ద్వార విద్యార్థులకు ఉపాధ్యాయుడు బోధిస్తున్న విధానాన్ని వీక్షించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉండే గదులను, మరుగు దొడ్లను కలెక్టర్ పరిశీలించారు. వంట గది ని ,మరియు కొత్తగా నిర్మాణమైన డైన్నింగ్ హాలు ని పరిశీలించి, వంట తయారు చేసే విధానాన్ని స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, స్టోర్ రూం లో ఉన్న బియ్యం ను మరియు వంట సరుకులను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారము బోజనము అందించాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థుల యొక్క హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులు కల్పించాలన్నారు , పాఠశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ గారితో పాటు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎంఇఓ బాబు సింగ్, ప్రదాన ఉపాధ్యాయుడు శివ కుమార్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, తదితరలు ఉన్నారు.

# దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) ఃగురుపౌర్ణమి పురస్కరించుకుని కర్ణాటక రాష్ట్రంలోని ఘనుగాపూర్ దత్తాత్రేయ స్వామిని గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కర్ణాటకలోని కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో నిర్మించిన బుద్ధ విహార్‌ను సందర్శించి ధ్యానంలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 10)ః స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025లో భాగంగా ప్రతి గ్రామం లో వంద మంది పౌరులచే యాప్‌లో ఫీడ్ బ్యాక్ ఇచ్చే విధంగా పంచాయతీ సెక్రటరీలు చర్యలు తీసుకునే విధంగా చూడాలని ఎంపిడిఓలకు సూచించారు. గురువారం కాల్లెక్ట్రేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కల్లెక్టర్ మాట్లాడుతూ.... స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 లో భాగంగా ప్రతి గ్రామం లో వంద మంది పౌరు ల చే యాప్ లో ఫీడ్ బ్యాక్ ఇచ్చే విధంగా చూడాలని, ప్రతి గ్రామా పంచాయతి లో కనీసము ఒకటి చొప్పున సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. 19 కొత్త గ్రామా పంచయతిలలావు సేగ్రి గేషణ్ షెడ్ నిర్మాణం కోసము స్తాలాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. వర్షా కాలం ఉన్నందున వన మహోత్సవం క్రింద ప్రతి గ్రామ పంచాయతి లో ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణి చేసి ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. మొక్కలు నాటేందుకు పాదులు తీసి మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఇల్లు మంజూరైన లబ్దిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా పంచాయతి అధికారి జయసుధ, హౌసింగ్ పి డి. కృష్ణయ్య, ఇ ఇ పి ఆర్ ఉమేష్, డి ఇ లు, ఎ ఇ సంబంధిత అధికారులు ఉన్నారు.

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 10)ః హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు శిక్ష పడినట్లు జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే.. ఫిర్యాది గొల్ల బిచ్చన్న బావ పరిగి మండలం బొంపల్లి గ్రామస్తుడైన ముద్దమ్ శ్రీనివాస్ ను పాత భూమి గొడవలు మనసులో పెట్టుకొని తేది 17.07.2015 రోజున వారి పాలివరైన ఏ1: ముద్దం గోపాల కృష్ణయ్య అలియాస్ కృష్ణయ్య, ఏ2: నిడూరం అంజిలయ్య, ఏ3: నిడూరం నరసమ్మలు, ముద్దం శ్రీనివాస్ పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ పూర్ గ్రామం లో తమకు ఉన్న పొలం లో పని చేస్తుండగా నిందితులు వచ్చి భూమి విషయం లో గొడవపడి ముద్దమ్ శ్రీనివాస్ మరియు ఆయన తండ్రి ని ఇనుప కర్రు, కట్టెలతో కొట్టగా ఫిర్యాదు దారుని బావ అయిన ముద్దం శ్రీనివాస్ అక్కడికక్కడే చనిపోయినాడు అని పిర్యాదుమేరకు అప్పటి పరిగి ఎస్ఐ వై. నాగేశ్ (ఎస్.ఐ. పరిగి పి.ఎస్., ప్రస్తుతం సి.ఐ.పి. తాండూరు రూరల్) మొదటి దర్యాప్తు అధికారిగా వ్యవహరించి కేసు నమోదు చేయడం జరిగింది. రెండవ దర్యాప్తు అధికారిగా అప్పటి పరిగి సిఐ పి. ప్రసాద్ ( ప్రస్తుతం సి.ఐ.పి. నందిగామ పి.ఎస్.) ఇట్టి కేసులో దర్యాప్తు పూర్తి చేసి గౌరవ జిల్లా కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితులకు శిక్ష విధించినట్లు తెలిపారు

# ఘనంగా..గురుపౌర్ణమి వేడుకలు

**- నాగారంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం - సమాజ మార్గదర్శకులుగా నిలవాలన్న పిలుపు**





కీసర,మేజర్ న్యూస్ (జూలై 10):వ్యాస గురుపౌర్ణమిని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ పరిధిలో గురువులకు ఘన సన్మాన కార్యక్రమాలు గురువారం నిర్వహించబడ్డాయి. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పాత నాగారం రామాలయం మరియు రాంపల్లి రాజరాజేశ్వరి దేవాలయంలో ఈ వేడుకలు నిర్వహించడంతో ఆధ్యాత్మికతతో కూడిన శ్రద్ధాభిమానాలు చోటుచేసుకున్నాయి.

ఈ సందర్భంగా గ్రామ పురోహితుడు బ్రహ్మశ్రీ రామ్ కుమార్ శర్మ, రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అయ్యప్ప స్వామి గురుస్వాములు, యోగా మాస్టర్లు తదితర గురువులను ఘనంగా సన్మానించారు. గురువుల సేవను గుర్తించి, వారి ఆశీస్సులతో సమాజం నూతన దిశగా సాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

“గురువు మార్గదర్శి %-% ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర”:

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ,.. “సనాతన హైందవ ధర్మ పరిరక్షణలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. ప్రతి వ్యక్తి తన జీవితంలో గురువుల మార్గదర్శనాన్ని అనుసరించి సమాజానికి ఉపయోగపడే మార్గంలో నడవాలి. గురువులను పూజించడం మన ధర్మంలో ప్రథమ కర్తవ్యం” అని పేర్కొన్నారు.

“గురువులు భవిష్యత్‌కు బీజంకురాలు”:

నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, “శ్రీరామునికి వశిష్టుడు, విశ్వామిత్రులు విద్యను బోధించినట్లు, మన జీవితాల్లో కూడా గురువులు మార్గదర్శకులుగా నిలుస్తారు. వారి ఆశీస్సులతో సమాజంలోని అసమానతలు తొలగించడమే కాదు, దేశ సమైక్యతకు తోడ్పడే స్ఫూర్తి కూడా లభిస్తుంది” అని వివరించారు.

ఈ కార్యక్రమాలలో, మాజీ జడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ ఎంపిటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బుధవరం వేణుగోపాల్, జిల్లా నాయకులు రవీందర్ గౌడ్, జెమ్మల్ల మధు గౌడ్, గాలి సంపత్ యాదవ్, మున్సిపల్ నాయకులు రవీందర్ రెడ్డి, వోలాల్ల శ్రీనివాస్ గౌడ్, పొతంశెట్టి వెంకటేశ్వర్లు, రాకేష్ గౌడ్, మాధవ్ రావు, సురేందర్ రెడ్డి, ఏనుగు మహేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, కుసుమల మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, వినయ్ రెడ్డి, వెంకట్ చారి, విజయలక్ష్మి, శైలజ, కృష్ణ చారి, భరత్ ముదిరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.ఆలయాల్లో భక్తుల సందడి

గురుపౌర్ణమి సందర్భంగా నాగారంలోని పలు కాలనీల్లో గల ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గురువులకు పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణాలు భక్తిశ్రద్ధలతో నిండిపోయాయి.

## మేడిపల్లి భగత్ సింగ్ నగర్ కాలనీ విద్యుత్ కనెక్షన్లను తొలగించండి

- ★ కీసర విద్యుత్ డీఈకి మేడిపల్లి గీత సహకార సంఘం సభ్యుల వినతి
- ★ చట్ట ప్రకారం న్యాయం చేయండి
- ★ మేడిపల్లి గౌడ సంఘం సభ్యుల ఆవేదన

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 10)ః పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేడిపల్లి సర్వే నంబర్ 48లో ఆక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని కీసర విద్యుత్ డీఈ లింగయ్యకు మేడిపల్లి గీత సహకార సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. మేడిపల్లిలో గురువారం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... 1996లో మేడిపల్లి గౌడ సంఘానికి 5 ఎకరాల స్థలం అప్పటి ప్రభుత్వం ప్రపోజల్ పెట్టిందని పేర్కొన్నారు. ఆ భూమిలో కొందరు అక్రమంగా కబ్జా చేసి కరెంట్ మీటర్లను తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై కీసర ఆర్డీఓ, విద్యుత్ డీఈ. స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు న్యాయస్థానంలో తమకు జరిగిన అన్యాయంపై పోరాటం కొనసాగుతున్నట్లు వివరించారు. ఈ మధ్యలో కొందరు ఆక్రమార్కులు ఆ స్థలంలో ప్రవేశించి కబ్జా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇటీవలే కోర్టు ఆదేశాల మేరకు జలమండలి అధికారులు మంచినీటి కనెక్షన్లను తొలగించారని వెల్లడించారు. తమ స్థలంలో ఆక్రమంగా నివాసముంటున్న వారిపై చర్యలు తీసుకోని న్యాయం చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చెరుకు మహేష్ గౌడ్. ముగుళ్ల కిషన్ గౌడ్, బందారం రాములు గౌడ్, పుట్టపాక కుమార్ గౌడ్, చెరకు శివనాంద్ గౌడ్, పల్లె శరణ్ గౌడ్. మెట్టు పవన్ గౌడ్, దంతూరి వెంకటేష్ గౌడ్. పుట్టపాక. సాయి గౌడ్. ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### గురు పౌర్ణమి సందర్భంగా శివనామ స్మరణతో మారు మ్రోగిన పాంబండ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10)గురు పౌర్ణమి సందర్భంగా కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెలికిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయం దగ్గర ఇది ప్రదక్షణ కనుల పండువగా సాగిన గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తజనం శివనామ స్మరణతో పులకించిన గురు పౌర్ణమి ఉత్సవ మార్గంరామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణం కన్నుల పండువుగా జరిగింది. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయాన ప్రారంభమైన ఈ పవిత్ర క్షేత్రం గిరి ప్రదక్షిణం ఓం నమశ్శివాయ అనే నినాదాలతో హోరెత్తింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి అన్ని చర్యలు తీసుకున్నారు. శ్రీ పాంబండ గిరి ప్రదక్షిణకార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజా భాగస్వామ్యంతో... పరిశుభ్రత - పచ్చదనం - ఆరోగ్య చైతన్యం



కీసర,మేజర్ న్యూస్(జూలై,10):100 రోజుల కార్యాచరణలో భాగంగా గురు వారం దమ్మాయి గూడ మున్సిపాలిటీలో పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆర్జీకే కాలనీలో డెంగ్యూ, మలేరియా నివారణ అవగాహన, తడి%-%పొడి వ్యర్థాల వేరు చేయడం గురించి ఇంటింటి ప్రచారం జరిగింది. చీర్యాల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ, ఎన్జీఆర్ కాలనీల్లో వనమహోత్సవం సందర్భంగా 600 మొక్కలు పంపిణీ చేశారు. తిమ్మాయిపల్లిలో చెత్త, పొదల తొలగింపు, కీసరలో డ్రైనేజీ శుభ్రత చేపట్టారు. యానిమాల్ బర్త్ కంట్రోల్ ప్రచారం కింద వీధి కుక్కలపై అవగాహన, వాణిజ్య లైసెన్సుల పరిశీలన, భువన్ యాప్ ద్వారా ఆస్తుల నమోదు తనిఖీ చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేశం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, కార్యాలయ సిబ్బంది, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 10)ః దోమ మండల విద్యాధికారి వెంకట్ ప్రాథమిక పాఠశాల పెద్దతండా, ప్రాథమిక పాఠశాల బుద్లాపూర్ పాఠ శాలలను సందర్శించారు.త ఆయా పాఠశాలలో విద్యార్థుల హాజరై,మధ్యాహ్నం భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ,వర్క్ బుక్స్, యూనిఫామ్ విద్యార్థులకు చేరే విదంగా ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులందరికీ విద్య ప్రమాణాలు 100% రావాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల చెర్ల తండా పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య,బాల్ రాజ్ పాఠశాల విద్యార్థులందరికీ ఐడి కార్డ్ ,టై, బెల్ట్ బ్యార్జ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోమ విద్యాధికారి వెంకట్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ పాల్గొని చెర్ల తండా ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను ప్రశంషించారు. విద్యార్థులకు నిరుపేద విద్యార్థులకు ఐడి కార్డ్, టై, బెల్టు ,బ్యాడ్జ్ ఇచ్చినందుకు ఆ ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ,కిష్టాపూర్, బ్రాహ్మణపల్లి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఆనంతయ్య , మెట్టు గడ్డ తండా స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ , ఉపాధ్యాయులు రఘు వీర్ రాకేష్ , కాంప్లెక్స్ సీఆర్ పీ రెడ్యానాయక్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులందరికి అందించాలి : మండల విద్యాధికారి వెంకట్



దోమ, మేజర్ న్యూస్ (జులై 10)ః దోమ మండల విద్యాధికారి వెంకట్ మండలం ప్రైమరీ స్కూల్ కిష్టాపూర్ పాఠశాలను ఉదయం ప్రార్థన సమయానికి పాఠశాలను సందర్శించి న్యూ అడ్మిషన్ పాఠశాలలో 100% జాయినింగ్ చెయ్యాలి,విద్యార్థులందరికీ టెస్ట్ బుక్స్ ,నోట్ బుక్స్, యూనిఫామ్ ఇచ్చామన్నారు,ప్రమోషన్ ఆక్టివిటీ పూర్తి చెయ్యాలని అన్నారు ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్, టెస్ట్ ఈ నెల చివరివరకు పూర్తిచేయాలి, తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్ ఫోన్ తీసుకోపోవద్దు,ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ,యం డి యం మెస్సేజ్ 100% ప్రతి రోజు పూర్తి చెయ్యాలి, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి, సి డబ్లెల్ ఎస్ ఎన్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించాలి. ఇ వి ఆర్ రిజిస్టర్ పూర్తిచేయాలి, మౌలిక సదుపాయాల కల్పించాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులందరికి నాణ్యమైన భోజనం తో పాటు విద్యను ఇవ్వాలన్నారు మధ్యాహ్న భోజనం బియ్యం తనిఖీ చేశారు కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆనంతయ్య,రాధిక , రాజ్ కుమార్,బలకిష్ణ, ఉపాద్యాయులందరు కాంప్లెక్స్ సి ఆర్ పి రెడ్యానాయక్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ రాంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎర్ర గొల్ల సత్తయ్య



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 10)ః మండల పరిధిలోని రాంపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుళ్ల సత్తయ్య,యువజన విభాగమ అధ్యక్షులు పళ్ళ నర్సింలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

▶▶ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 10): టిపిసిసి సభ్యులు, మైసిగండి మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో వాస్‌దేవ్‌పైర్ మాజీ సర్పంచ్ పాత్లావత్ నరేందర్‌నాయక్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ్మాముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, వేణుగోపాల్, శంకర్ నరేందర్ నాయక్, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు లైన్స్‌క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, మాజీ ఎంపిటిసి రాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్పతినాయక్, జవహర్‌లాల్ నాయక్, నాయకులు అశోక్, జగన్‌గౌడ్, హనుమాన్ నాయక్, నరేష్, తులసి రామ్ నాయక్, బిఖ్య నాయక్, చేగురి వెంకటేష్, బాల్‌రాజ్, శ్రీనివాస్‌గౌడ్ కుటుంబీకులు లక్ష్మమ్మ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి అభ్యుధయ భారత్ ఫౌండేషన్ తోడ్పాటు

★ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ఫౌండేషన్ కృషి ★పదవతరగతి పూర్తిచేసిన విద్యార్థులను స్థానిక జూనియర్ కళాశాలలో చేర్పించేలా హెచ్‌ఎంలు చొరవచూపాలి జడ్‌పిహెచ్‌ఎస్‌ల ప్రధానోపాధ్యాయులతో అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 10): ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు అభ్యుధయ భారత్ ఫౌండేషన్ తోడ్పాటునిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి అన్నారు. సమీప మండలాలతో పాటు మాడ్గుల మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవతరగతి పూర్తిచేసిన విద్యార్థినీ, విద్యార్థులకు విశాల వసతుల మధ్య కొనసాగుతున్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ఇస్తున్నట్లు ఆయన తెలి పారు. ఈ కళాశాలలో చేరుతున్న విద్యార్థులందరికి నాణ్యమైన విద్య అందించేందుకు అభ్యుధయ ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడు తున్నట్లు, అదే విధంగా కళాశాలలో ప్రతిభ చూపిన విద్రార్థినీ, విద్యార్థులకు పలు రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ వెల్లడించారు. ఈమేరకు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్‌లతో గురువారం అభ్యుధయ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని కల్పించేలా ఉపాధ్యా యులంతా అంకితభావంతో కృషి చేయాలని, మాడ్గుల మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో సమస్యలేమైనా వుంటే ఫౌండేషన్ దృష్టికి తేవాలని కోరారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యా యులంతా చరవ చూపాలని, కళాశాలలో చేరే విద్యార్థులకు రవాణా , భోజన, బస్ పాస్ వంటివే కాకుండ వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అభ్యుధయ ఫౌండేషన్ కృషిచేస్తుందని వివరించారు. ఈ సమా వేశంలో వందేమాతరం ఫౌండేషన్ కార్యదర్శి మాధవరెడ్డి, నర్సిరెడ్డి, ఎన్‌ఆర్‌ఐ సూధిని రవీందర్‌రెడ్డి, శృతిలయ కల్చర్ అకాడమి చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్వతాలు, దేవయ్య, సుధాకర్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన ఉండాలి

**–డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.నాగేంద్రబాబు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) :క్షయ వ్యాధి (టీబీ) నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.నాగేంద్రబాబు అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో డివిజన్‌లోని పీహెచ్‌సీ వైద్యాధికారులు, అర్‌బీఎస్‌కే, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీబీ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు పాటిస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు, రక్తంతో కఫం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, అలసట, రాత్రి చమటలు, మెడలో వాపు, కడుపులో నొప్పి, తలనొప్పి మొదలైన లక్షణాలు కనిపిస్తే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం టీబీ చికిత్స ఉచితంగా చేస్తుందన్నారు. క్షయవ్యాధి మైకోబాక్టీరియా ట్యూబర్క్యులోసిస్ బాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. టీబీ రోగుల ద్వారా దగ్గు, తుమ్ము, మాట్లాడడం ద్వారా టీబీ వ్యాపిస్తుందన్నారు. ఐదు సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు అంటువ్యాధి బారినపడే అవకాశం ఉంటుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలున్న పిల్లలను సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో చూపించాలని సూచించారు. ఈసమావేశంలో రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హన్మంత్‌రావు, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీకృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు దాతల సదుపాయాలను ఉపయోగించుకోవాలి : దాత రెడ్డిశెట్టి శ్రీనివాస్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) :విద్యార్థులు దాతలు ఇచ్చిన సదుపాయాలను ఉపయోగించుకోవాలని దాత రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరిగిద్ద వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 100మంది విద్యార్థులకు రెడ్డిశెట్టి ఫ్యామిలీ ఆధ్వర్యంలో బ్యాగులు, షూ, సాక్స్‌లు, టై, బెల్ట్‌లు, బ్యాడ్జీలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి తేడా కనపడకుండా ఉండేందుకు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు, నాణ్యమైన చదువుకు వస్తు సామాగ్రిని అందిస్తున్నట్లు తెలిపారు. దాతలు అందించిన సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకుని కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిశెట్టి కుటుంబ సభ్యులు వీరయ్య, నర్సింలు, ప్రకాశం, ప్రభు, సాయిసచిన్, సత్యసాయి సేవా సమితి ఇంచార్జీలు అయ్యవారి గోపాలచారి, చేగూరి మాణిక్యరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల సోసైటి గోదాంలో రూ.267కే యూరియా

**– చేవెళ్ల సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 10) :చేవెళ్ల సోసైటి గోదాంలో యూరియా అందుబాటులో ఉందని చేవెళ్ల సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల సహకార సంఘం గోదాంలో రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు రూ.267 చెల్లిస్తే యూరియా బస్తా అందిస్తామని చెప్పారు. చేవెళ్ల సోసైటి పరిధిలోని రైతులు, కౌలు రైతులు తమ ఆధార్ కార్డు చూపించి యూరియా బస్తాలను కొనుగోలు చేయాలని సూచించారు. చేవెళ్ల సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవ కార్యక్రమాలు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మాజీ వార్డు సభ్యులు వీరమోళ్ల మల్లేష్, రైతులుఉన్నారు.

# ఘనంగా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై10) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు , కార్యకర్తలకు, నాయకులకు పంచి పెట్టారు. అదేవిధంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మానయ్య, జగన్ , మైసయ్య, ఖాదర్, పర్వతాలు, దేవి డ్, రేణు రెడ్డి, సురేష్, ప్రసాద్, అంజద్, రఫీ, మహేష్, విజేందర్, శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణిమ పురస్కరించుకొని శ్రీ శ్రీ శిరిడి సాయి బాబాకీ అభిషేకం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 10): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి గురు పౌర్ణిమ పురస్కరించుకొని శిరిడి సాయి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి నాదర్గుల్ లోనీ సాయి బాబా గుడిలో మర్రి అంజి రెడ్డి,మర్రి తిరుపతి రెడ్డి, పలుబాయ్ అశోక్, వల్లపు కృష్ణ తదితరులతో కలిసి అభిషేకం చేయడం జరిగింది. అలాగే అందరికి గురు పౌర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబితమ్మతో ఆశీర్వాదాలు పొందిన విజయ్

### విజయ్‌కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 10): మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందిన విజయ్.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35వ డివిజన్ ప్రశాంతి నగర్ చెందిన జి. విజయ్ కుమార్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తన అభిమాన నాయకురాలు, మాతృమూర్తి, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి విజయ్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూరెడ్డి కృష్ణారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, మదారి రమేష్, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వరి సాంబశివ, మాధవరెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జలపల్లి మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి వెళ్లిన యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 10): ఉద్యోగానికి వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మంచాల్ మండలం, చిత్తాపూర్ గ్రామానికి చెందిన కేశగొని స్వామి అతని కుమారుడు కేశగొని హరిప్రసాద్ (27) ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 9న ఉదయం 9:గంటలకు తన ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి, ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో కేశగొని స్వామి తన కుమారుడి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం అండ

### ★కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండి.ఖదీర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 10): ఇళ్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించాడనికి ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండి.ఖదీర్ అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తె లుపుతూ... అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బేస్‌మెంట్, ఇళ్ల గోడలు, శ్లాబ్‌లకు విడతల వారిగా లబ్దిదారుల అకౌంట్లతో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఇప్పటికే బేస్‌మెంట్ పూర్తి అయిన లబ్దిదారులకు వారి ఖాతాలలో 1 లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని ఖదీర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులకు లక్ష రూపాయలు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన లబ్దిదారులు గౌసియా బేగం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 10): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు అవుతున్నాయి. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన ఎండి గౌసియా బేగం కు మొదటి విడతగా బేస్‌మెంట్ బిల్లు 1 లక్ష రూపాయలు ఖాతాలో ప్రభుత్వం జమచేశారు. గురువారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులు డ్రా చేసి లక్ష రూపాయలను అదించారు. ఈసందర్భంగా లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తు గ్రామ కార్యదర్శి సరిత,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణయ్య, బొక్క దామోదర్‌రెడ్డి,సుల్తానా ఖదీర్, చాకలి బాలమణి, ముచ్చర్ల భానుచందర్, సౌడపు శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సమర్ధవంతంగా చేపట్టాలి ఆర్డీవో శ్రీను నాయక్




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 10) : బి ఎల్ ఓ లు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సమర్ధవంతంగా చేపట్టాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాస్ నాయక్ బిఎల్ఓ లను ఆదేశించారు. గురువారం పట్టణంలోని రైతు వేదికలో బిఎల్ఓ లకు, తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో అవగాహన శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్డీవో హాజరై మాట్లాడుతూ బి ఎల్ వో లు ఓటర్ లిస్ట్, జాబితాలో తప్పులు లేకుండా సమర్ధవంతంగా చేపట్టి, ఓటర్ల తొలగింపు, నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండి పకడ్బందీగా చేపట్టాలని ఆయన సూచించారు, కార్యక్రమంలో, డిటి వినోద్ కుమార్, డిటి ఎలక్షన్ రాఘవేందర్, మాస్టర్ ట్రైనర్లు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలి : సీఐ జానకిరామ్ రెడ్డి







ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 10) ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకొని ఆ దిశగా పయనించాలని ఆమనగల్లు సీఐ జానకిరామ్ రెడ్డి సూచించారు. గురువారం గురు పౌర్ణమి ని పురస్కరించుకొని పట్టణంలోని శిరిడి సాయిబాబా ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సిఐ దంపతులను శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. అదేవిధంగా గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో ఆచరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పౌండర్ ట్రస్ట్ చైర్మన్ మధుసూదన్ శర్మ, నాయనా చారి, భక్తులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, పాపిశెట్టి రాము, సామల నరసింహ, శ్రీను, భాస్కర్,అంజన్ రెడ్డి, కృష్ణ నాయక్, శివాజీ,ఆనంద్, రాములు, మల్లేష్, మహిళలు ఉన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు




శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 10) బైక్ ను ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి వైపు నుండి వికారాబాద్ వైపు వెళ్తున్న బైక్ ను అటు నుండి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న రావత్ (25), సమెహా (25) ఇద్దరు స్నేహితులకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిని సంగారెడ్డి వెళ్లే ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించారు. రావత్ అనే యువకుడికి కాలు విరగగా, సమీహాకు స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## గురు పూర్ణిమ సందర్భంగా గురువులకు సన్మానం





మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 10)ః గురుపౌర్ణిమ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ప్రాథమిక పాఠశాలలో బిజెపి పార్టీ పిలుపుమేరకు మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌కి, బాల భారతి వికాస్ పరిషత్ వారి ఆద్వర్యంలో ఎంప్లాయిస్ కాలనీలో స్కూల్‌లో ఉపాధ్యాయులకి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్ధులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మాజీ కో ఆప్షన్ మెంబర్ కెన్నాడా సిద్దప్ప, బిజెపి మణికొండ మున్సిపల్ అధ్యక్షులు. బి.రవికాంత్‌రెడ్డి, పి. శివరామరెడ్డి, రేఖ, ఆనంద్, కాశీనాథ్, బాలవికాస్ పరిషత్ అధ్యక్షులు సతీష్, జనరల్ సెక్రటరీ భారతి, ఎంప్లాయిస్ కాలనీ మాజీ ప్రసిడెంట్ పెంటారెడ్డి, రాజశేఖర్, వికాస్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపులో పాల్గొనాలని అమరేందర్ రెడ్డికి ఆహ్వానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 10):మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డికి ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వానం అందజేసిన వారిలో ప్రశాంత్ కుమార్, బాలరాజ్, అరవింద్, శివ, సురేష్, నాగేందర్ తదితరులు ఉన్నారు.